ప్రజాశక్తి

గురువారం 23 ఫిబ్రవరి 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

పట్టాభి ఆరోపణల్లో వాస్తవం లేదు : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : తనను పోలీసులు కొట్టారని టిడిపి అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి చేస్తున్న ఆరోపణల్లో వాస్తవంలేదని కృష్ణాజిల్లా ఎస్‌పి పి.జాషువా తెలిపారు. మచిలీపట్నంలోని తన కార్యాలయంలో ఎస్‌పి మీడియాతో మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలతో పోలీసులపై నింద వేయడం తగదన్నారు. పట్టాభి అవాస్తవాలు చెప్పి కోర్టును తప్పుదోవ పట్టించాలని చూశారని పేర్కొన్నారు. విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల బృందం రెండుసార్లు పరీక్షించినా ఆయన వంటిపై ఎటువంటి గాయం లేదన్నారు. దీంతో పోలీసులపై ఆరోపణలు చేసిన పట్టాభి వ్యూహం విఫలమైందన్నారు. గన్నవరంలో జరిగిన ఘటనలో సిఐ కనకరావు తీవ్రంగా గాయపడడంతో ఆయన కుటుంబం ఆందోళన చెందుతోందన్నారు. దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. సిఐ కనకరావు ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తని అందరికీ తెలుసని, ఇప్పుడు కొత్తగా కొందరు నాయకులు ఆయన బిసి అనే వివాదాన్ని లేపడం అర్ధ రహితమని పేర్కొన్నారు. సిఐ కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. ఇకనైనా అవాస్తవాలను చెప్పడం మానుకుని కోర్టు ఆదేశాలను గౌరవించాలని హితవు పలికారు. గౌరవ కోర్టు వారు పట్టాభితోపాటు ఇతర నిందితులను రిమాండ్‌కు పంపడం, దర్యాప్తు పారదర్శకంగా కేసు విచారణ జరుగుతోందనడానికి నిదర్శనమన్నారు. లేనిపోని అభాండాలు వేయడం ద్వారా పోలీసుల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బ తీయలేరని పేర్కొన్నారు. ఎటువంటి దురుద్దేశాలు లేకపోతే పట్టాభి మూడు వాహనాల నిండా మనుషులతో గన్నవరం ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. వచ్చీ రాగానే మరింత మంది జనాలను పోగేసి పోలీస్ అధికారులతో వాగ్వివాదానికి దిగారని, పట్టాభి ప్రవర్తనలో గొడవలు సష్టించాలనే దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.

టిడిపి కార్యాలయంపై దాడి ఘటనపై ఫిర్యాదు అందులేదు : సుమోటాగా కేసు నమోదు చేసి 9 మందిని అరెస్టు చేశాం

టిడిపి కార్యాలయంపై జరిగిన దాడికి సంబంధించి ఇంతవరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదన్నారు. అయినా పోలీసులు రాయిటింగ్, అర్సన్ వంటి కఠినమైన సెక్షన్లతో సూమోటోగా కేసు నమోదు చేశామని తెలిపారు. వీడియో ఫుటేజీ ద్వారా గుర్తించి ఇప్పటికే తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశామని తెలిపారు. మిగిలిన నందితులను కూడా గుర్తించి, అరెస్టు చేయడానికి ప్రత్యేక పోలీసు బందాలు గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపారు.

రాజమండ్రి జైలుకు పట్టాభి

వార్త మెయిన్ పేజీలో



గన్నవరం విమానాశ్రయంలో నూతన గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న ఎన్‌టిఆర్ జిల్లా సిపి కాంతిరాణా టాటా

అందని పశు నష్టపరిహారం

- రెండేళ్లుగా నిలిచిపోయిన నిధులు
- జిల్లాలో రూ. 5.30 కోట్లు
- ఇకపై ప్రయివేటు బీమా

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

పశు పోషణ భారంగా మారుతోంది. పాడి పశువుల పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిపోతోంది. కుటుంబ అవసరాలకు చేదోడు వాదోడుగా ఉంటుందని ఒక ఆవునో, గేదనో కొనాలన్నా కనీష్టంగా రూ.50 వేల నుంచి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయాల్సి వస్తోంది. ఇంత ఖరీదు చేసి కొనుగోలు చేసినా పశువు అనారోగ్యానికి గురైకానీ, ప్రమాదవశాత్తు గానీ మరణిస్తే పశుపోషకుల కుటుంబాలు అప్పుల పాలవుతున్నాయి. పశుపోషకులకు అండగా ఉంటామని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం 2019లో పశునష్టపరిహార పథకాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వం అందించే పరిహారం బాధిత పశుపోషకులకు కొంత ఊరటగా ఉండేది. అయితే రెండేళ్లుగా నిధులు నిలిపివేయడంతో పశువులు చనిపోయిన సందర్భాల్లో పశుపోషకులు నష్టపోవాల్సి వస్తోంది.

కృష్ణాజిల్లాలో పాడిపై ఆధారపడిన కుటుంబాల సంఖ్య గణనీయంగా ఉంది. ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా అధికారంలోకి వస్తే పాడి రైతులు, గొర్రెలు, మేకల పెంపకందారులకు అండగా వుంటామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి...ముఖ్యమంత్రి అయిన తర్వాత 2019లో వైఎస్‌ఆర్ పశు నష్టపరిహార పథకాన్ని ప్రకటించారు. పాడి పశువులైన ఆవులు, గేదెలు, ఇంకా గొర్రెలు, మేకలు వ్యాధుల బారిన పడి లేదా ఏదైనా ప్రమాదంలోగానీ చనిపోతే సంబంధిత పోషకులకు ఈ పథకం కింద సాయం అందుతుంది. రెండేళ్ల నుంచి పదేళ్లలోపు ఆవులు, గేదెలు మతి చెందితే ఒక్కో దానికి రూ.15 వేలు, పాడి పశువులు చనిపోతే రూ.30 వేల పరిహారం అందిస్తారు. అలాగే ఆరు నెలలకు పైబడిన గొర్రెలు, మేకలు చనిపోతే రూ.6 వేలు, గరిష్టంగా ఒక కుటుంబానికి రూ.20 వేలు అందిస్తారు. అయితే ఒకేసారి మూడు జీవాలు చనిపోతేనే ఈ పథకం వర్తిస్తుందని నిబంధన విధించారు. ఈ పథకం ప్రారంభమయ్యాక కేవలం 129 మంది రైతులకు మాత్రమే వైఎస్‌ఆర్ పశు నష్టపరిహారం కింద రూ.37.35 లక్షలు అందాయి. 2021-22, 2022-23 సంవత్సరాలకు సంబంధింది కష్ణాజిల్లాలో పరిహారం కోసం 1,918 మంది పశుపోషకులు ఎదురుచూస్తున్నారు. వీరికి రూ.5.19 కోట్ల మేర పరిహారం కింద చెల్లించాల్సి ఉంది. నష్టపరిహారం కోసం పశు



సంవర్ధక శాఖ కార్యాలయాల చుట్టూ పశుపోషకులు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈపథకంలో లోపాలను సవరించి...దీనికంటే గొప్ప పథకం తీసుకువస్తామని చెబుతూ ప్రభుత్వం పశు నష్టపరిహార పథకాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో పరిహారం కోసం రైతుల నుంచి ఇకపై దరఖాస్తులు స్వీకరించొద్దని పశుసంవర్ధక శాఖ అధికారులకు ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చాయి. దీంతో ప్రస్తుతం పశువులు చనిపోతున్నా పశువుల డాక్టర్లు వాటి వివరాలను నమోదు చేయడం లేదు. ఇప్పటికే నష్టపోయిన పశు పోషకులకు పరిహారం ఇవ్వకుండా...త్వరలో వైఎస్‌ఆర్ పశు బీమా పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

ప్రైవేటు కంపెనీకి బీమా చెల్లించే బాధ్యత

జిల్లాలో ఆవులు, ఎద్దులు 36 వేలు, గేదెలు 2.83 లక్షలు, గొర్రెలు 2.19 లక్షలు, మేకలు 53 వేలు ఉన్నాయి. పాత పథకం ప్రకారం పశువు చనిపోతే స్థానిక పశువుల డాక్టర్ వచ్చి పంచనామా చేసి.. వివరాలు సేకరించి నివేదిక తయారు చేసే వారు. దీని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించేది. కొత్త పథకంలో తాజాగా బీమా చెల్లించే బాధ్యతను ఓ ప్రైవేటు బీమా కంపెనీకి అప్పగించారు. పశువులకు బీమా వర్తింపునకుగాను ప్రీమియంలో కొంత భాగం మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంది. పశుపోషకులు కొంత భాగం చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం చెల్లించిన పశువు చనిపోతే తొలుత కంపెనీ ప్రతినిధికి సమాచారాన్ని పంపాలి. ఆకంపెనీ ప్రతినిధి సమక్షంలో డాక్టర్ పంచనామా చేసి పూర్తి వివరాలతో నివేదిక తయారు చేయాలి. ప్రస్తుతం కొత్త పథకం కోసం ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చి విధి విధానాలు రూపొందించింది. అయితే ఈ పథకం ఇంకా అమలులోకి రాలేదు. దీంతో ఈ కాలంలో చనిపోయిన పశువులకు సంబంధించి పోషకులకు పరిహారం అందక పూర్తిస్థాయిలో నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఆర్‌టిసి బస్సు బోల్తా

- 12 మందికి గాయాలు
- లైట్లు లేకుండానే నడిపిన డ్రైవర్
- ఆర్‌టిసి అధికారుల నిర్లక్ష్యం
- బస్సును పైకి లేపడంలోనూ అశ్రద్ధ



బోల్తాపడిన బస్సును క్రేన్ సాయంతో పైకి లేపుతున్న దృశ్యం



గాయపడిన కోట ఆదిత్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఆర్‌టిసి బస్సు బోల్తా పడింది. విజయవాడ నుండి మియాపూర్ వెళ్తున్న ఎపిఎస్ ఆర్‌టిసి గరుడా బస్సు అర్ధరాత్రి సమయంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పల్నాడు జిల్లా నరసరావుపేటకు చెందిన కోట ఆదిత్య, గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన గడ్డం ప్రవీణ్, మందడం గ్రామానికి చెందిన నండూరి రితిమ, తుళ్లూరుకు చెందిన జ్యోస్న, హైదరాబాద్‌కు చెందిన చింత చంద్ర కాంత్ తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన ఎనిమిది మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108, జాతీయ రహదారి అంబులెన్స్‌ల ద్వారా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం తీవ్రంగా గాయపడిన కోట ఆదిత్యను మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆయనకు చేయి తొలగించాల్సి వచ్చింది. తుళ్లూరుకు చెందిన జ్యోస్న కూడా విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది.

ప్రయాణికుల కథనం ప్రకారం.... పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని విజయవాడ మెయిన్ డిపోకు చెందిన ఎపి16జెడ్ 0599 నెంబర్ గల (సర్వీసు నెంబర్ 35155) ఎసి గరుడ వాహనం మంగళవారం రాత్రి 10.30 గంటలకు విజయవాడ పిఎన్ బస్‌స్టేషన్ నుంచి హైదరాబాద్ (మియాపూర్) బయలు దేరింది. బస్సులో 25 మంది ప్రయాణికులున్నారు. అయితే చిల్లకల్లు సమీపంలోకి వెళ్లేటప్పటికి బస్సు ముందు లైట్లు ఫెయిలయ్యాయి. అంతేగాక

(మిగతా 6లో)

ఎటిఎంలో రూ.7.53 లక్షల నగదు మాయం

ప్రజాశక్తి - భవానీపురం : సితార సెంటర్‌లోని యాక్సిక్ బ్యాంక్ ఏటిఎంలో రూ.7.53 లక్షల నగదు మాయమైన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం...విజయవాడ మొగల్రాజపురంలోని నివాసం ఉంటున్న దాసరి కోటేశ్వరరావు బ్యాంకు ఎటిఎంలలో డబ్బులు పెట్టే సెక్యూర్ వాల్యూ ఇండియా లిమిటెడ్ అనే సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తూ ఎటిఎంలకు సంబందించి క్యాస్ ట్రాన్స్‌ట్రాక్షన్స్ (లావాదేవీలు) నిర్వహిస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఈనెల 21వ తేదీ ఉదయం 8.20 సమయంలో ఆయనకు ఆ సంస్థకు చెందిన విజయవాడ పరిధిలో ఏటిఎం హౌస్ కీపింగ్ సూపర్‌గా పనిచేసే డి.సంజయ్ త్రినాథ్ ఫోన్ చేసి భవానీపురం సితార సెంటర్‌లోని యాక్సిస్ బ్యాంక్ ఏటిఎం సేఫ్ డోర్ ఓపెన్ అయ్యిందని సమాచారం ఇచ్చాడు. కోటేశ్వరరావు ఏటిఎం సెంటర్‌కు వెళ్లి చూడగా సేఫ్ డోర్ ఓపెన్ అయి ఉంది. ఏటిఎంలో ఉండాల్సిన నాలుగు క్యాష్ బాక్సులు కనిపించలేదు.

ఆ విషయాన్ని హైదరాబాద్‌కు చెందిన ఉన్నతాధికారి జి.వినోద్ తెలిపారు. దీంతో ముంబైలోని క్యాష్ టీమ్‌కు కాల్ చేసి ఏటిఎంలో ఉండాల్సిన రూ. 7.53 లక్షలు నగదు కనిపించలేదని తెలుసుకున్నారు. దీంతో ఏటిఎంలో సంస్థకు చెందిన కస్టోడైన్‌గా పనిచేస్తున్న కె.పణీంద్ర, సిహెచ్ భాను మాత్రమే ఆ ఏటిఎంకు సంబంధించిన సేఫ్ లాక్‌ను ఓపెన్ చేయగలరు. ఈ నేపథ్యంలో ఈనెల 17నన ఏటిఎం ఇఓడి నిర్వహించారు. తరువాత ఈనెల 19, 20 తేదీల్లో కె.పణీంద్ర ఏటిఎం రిపేరు కోసం విజిట్ చేశాడు. చివరిగా పణీంద్ర 20వ తేదీ సుమారు 9 గంటల సమయంలో ఏటిఎంకు వెళ్లాడు. ఈ మధ్యలో నేరం జరిగి ఉందవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ సంబంధిత సంస్థ మేనేజర్ కోటేశ్వరరావు భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహాప్రస్థానం ఓ మహాకావ్యం

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : సమాజంలో నెలకొన్న అసమానతలపై మహాకవి శ్రీ శ్రీ రచించిన మహాప్రస్థానం ఒక మహా కావ్యంగా కీర్తింపబడిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని డివిఆర్ నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో మంగళవారం రాత్రి రెడ్ బుక్ డే కార్యక్రమం సిఐటియు నాయకులు బివి రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మాతభాషా దినోత్సవం రోజున ఇటువంటి కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనదాయకమని, ప్రతి ఒక్కరి ఇంట్లో బైబిల్, ఖురాన్, భగవద్గీత వంటి మహా గ్రంథాలు ఎలా ఉంటాయో మహాప్రస్థానం కూడా అలానే ఇంట్లో ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ ఈ మహాకావ్యాన్ని పఠనం చేయాలన్నారు. మహాప్రస్థానం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, సామాజిక, ఆర్థిక, సాంఘిక అంశాలలో ఎంతో మందిని చైతన్యం చేసిందన్నారు. మానవ హక్కుల కోసం, స్వేచ్ఛ కోసం ఎక్కడ గలమెత్తిన దాని వెనుక శ్రీ శ్రీ ఉంటాడన్నారు. ఏ దేశ చరిత్ర చూసినా ఉద్యమాలతోనే నిండి ఉంటుందని, శ్రామికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు ఎలా దోపిడీకి గురవుతున్నారో అనే విషయాన్ని సైతం ఈ మహాకావ్యంలో శ్రీ శ్రీ కళ్ళకు కట్టినట్లు చూపించారన్నారు. కనీస అవసరాలు, చట్టాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, కూలి రేట్లు వంటి వాటిపై వివరంగా పద్యాలు రాశారని, శ్రీశ్రీ కావ్యాలు తెలుగులో తక్కువగా ఉపయోగించబడి తమిళంలో ఎక్కువగా ఈ కావ్యాలను ఉపయోగించారని తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఉపాధ్యాయుని పల్లవి శ్రీశ్రీ పద్యాలను ఇనసంపుగా పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సోమోజు నాగమణి సిఐటియు మండల కార్యదర్శి షేక్ గౌస్ మియా, రైతు సంఘం నాయకులు కాకనబోయిన లింగారావు, కౌలు రైతు మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు దంతాల రాజేశ్వరి, నాయకులు ఎస్ రామనాథం, కె శ్రీనివాసరావు, జే వెంకటరావు, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



బిసిలకు సిఎం జగన్ సముచిత స్థానం



ప్రజాశక్తి -తిరువూరు : రాజ్యాధికారంలో బిసిలకు సముచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కిందని యాదవ కార్పొ రేషన్ రాష్ట్ర డైరెక్టర్ కాలసాని విజయ లక్ష్మి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నా యకులు కాలసాని నాగేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఎమ్మెల్సీ జాబితాలో అగ్రవర్ణాల కంటే బిసిలకు, ఎస్సి, ఎస్టీలకు సమన్యాయం చేయటం హర్షణీయమన్నారు. తిరువూరులో బుధవారం వారివురు విలేక ర్లతో మాట్లాడుతూ బిసిల తోక కత్తిరిస్తా, వారు సుప్రీం కోర్టు జడ్జిలకు పనికి రారని, ఎస్సి, ఎస్టీలుగా పుట్టాలనుకుంటారా అని గతంలో ముఖ్యమంత్రి హెూ దాలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మాట్లాడారని గుర్తు చేశారు. అందుకే బిసిలు, ఎస్సి, ఎస్టీలు చంద్ర బాబుకు గట్టి గుణపాఠం చెప్పి ఇంటికే పరిమితం చేశారని వారు పేర్కొన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత బిసీలకు, ఎస్సి, ఎస్టీలకు మంత్రి వర్గం లో, రాజ్యసభ, ఎమ్మెల్సీ, జిల్లాపరిషత్ చైర్మన్లు, నగర మేయర్లు, వివిధ కార్పొరేషన్ ఛైర్మెన్లు జనరల్ స్థానాల్లో కూడ 65 శాతం అవ కాశాలు కల్పించారని చెప్పారు. దేశంలో బిసి ముఖ్యమం త్రులున్న రాష్ట్రాలలో చేయనంత సామజిక న్యాయానికి మన రాష్ట్రంలో ప్రతి రూపంగా జగన్ నిలిచారని కొని యాడారు.



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న ఉదయభాను, తదితరులు

రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీల వాల్‌పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గ్రామీణ ప్రాంతాలలో మహిళలను ప్రోత్సహించేందుకు ఈనెల 27, 28 మార్చి 1వ తేదీన స్థానిక ఎస్జీఎస్ కళాశాల గ్రౌండ్ నందు రాష్ట్రస్థాయి మహిళ ఆహ్వాన కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను తెలిపారు. అనంతరం ఈ క్రీడలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ తన సోదరులైన దివంగత సామినేని వెంకట మల్లికార్జున్ ప్రసాద్ మెమోరియల్ పేరున జరగనున్న ఈ పోటీలను ఈ నెల 27వ తేదీన రాష్ట్ర హెూంశాఖ మంత్రి వర్యులు తానేటి వనిత ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో ప్రతిరోజు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 13 జట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు లక్ష, 75 వేలు, 50 వేలు, 25 వేలు అందజేస్తుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్లలో 'ఇదేం ఖర్మ'

ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్లలో జుజ్జూర్ రోడ్డులో బుధవారం 'ఇదేం కర్మ మనరాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అరాచక పాలనను సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు టౌన్ పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు, మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, నాయకులు గుత్త ఓంకార్ గూడవల్లి గణేష్ కోగంటి నాని మాజీ ఎంపీటీసీ బాణావత్ త్రివేణి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి గంపలగూడెం : మార్చి 5వ తేదీ నుండి పదో తేదీ వరకు జరుగునున్న ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయ సహాయ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద్ కోరారు. బుధవారం ఉత్సవాల విజయవంతంలో భాగంగా అన్ని అధికారుల సమీక్ష సమావేశం ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం రోజున తెలంగాణ , ఆంధ్ర రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తుంటారని వీరి అవసరార్థం ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వివరించారు. అందులో భాగంగా మంచినీటి సరఫరా, స్నానాల ఏర్పాట్లు, విద్యుత్ దీపాలంకరణ, బందోబస్తు అన్ని అంశాలు ఎవరి స్థాయిలో వారు పటిష్టంగా విధులు నిర్వహించేందుకు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సిఐ భీమరాజు, తహసిల్దార్ బాలకష్ణారెడ్డి , ఎంపీడీవో వైపీ రెడ్డి, తదితరులు సమీక్షలో చర్చించి సదర్ అధికారులతో



సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కావూరి శశిరేఖ ఏర్పాట్లు విషయమై వెనుకాడబోమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి సతీష్ కుమార్, సర్పంచ్ దుబ్బాకుల రామకష్ణ, ఎంపీటీసీ వెంకటకష్ణ, జెడ్పిటిసి కోట శామ్యూల్, పంచాయతీ కార్యదర్శి శివ నాగమణి, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లపై సిఎం సానుకూల స్పందన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి చెందిన నివాస స్థలాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళగా దీనిపై ముఖ్యమంత్రి సానుకూల స్పందన పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొండపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది జిల్లా వైఎస్‌ఆర్‌సిపి లోకల్ సెల్ సభ్యులు బోడపాటి సుధీర్‌కుమార్ తమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినందుకు బాధితుల తరుపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ లా నేస్తం ని ధుల మంజూరు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండపల్లి మున్సిపాలిటీ ప్రాంతంలో గల బైపాస్ రోడ్డు (సర్వేనెంబర్ 440) ముత్యాలచెరువు (సర్వే నెంబర్ 325) ఖిల్లారోడ్ నెహ్రూనగర్ ప్రాంతాలలో గత 50 సంవత్సరాల నుండి నివసిస్తున్న ప్రజల నివాస స్థలాల రిజిస్ట్రేషన్ సమస్యను బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రగిరి విష్ణువర్ధన్‌రావు సహకారం తో ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. సదరు బాధితుల నివాస స్థలాలను నిషేధిత భూముల జాబితాలో చేర్చడం వలన రిజిస్ట్రేషన్లకు అవకాశం లేక బ్యాంకు రుణ సదుపాయం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. వినతిపత్రం తీసుకున్న ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పక్కనే ఉన్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్యను జాయింట్ సెక్రటరీ భరత్ గుప్తాలను పిలిచి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారన్నారు.

గృహ సారధులే కీలకం : ఉదయభాను


ప్రజాశక్తి-జగ్గయ్యపేట : గృహ సారుదులే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకు రథసారథులని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం జగ్గయ్యపేట మండలం స్టీల్ ప్లాంట్ ఆడిటోరియంలో జగ్గయ్యపేట మండలంలోని అన్నవరం, బూదవాడ, రెడ్డినాయక్ తండా, త్రిపురవరం, అగ్రహారం, ముక్త్యేశ్వరపురం, జయంతిపురం, రావిరాల గ్రామాలలోని సచివాలయ కన్వీనర్లు, గహసారథులతో శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను, వారి తనయులు నియోజకవర్గ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు ప్రత్యేక శిక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



తరపున నియమించిన గహసారథుల పనితీరు బట్టి భవిష్యత్తులో వారికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులు సౌమ్య : ఎంఎల్‌సి

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ అభివృద్ధికి అడ్డుపడకుండా మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు దేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని ఎంఎల్సి మొండితోక అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నందిగామలో జరిగిన విలేకర్ల సమావేశంలో అరుణ్ కుమార్ మాట్లాడుతూ మూర్ఖులు, అవినీతిపరులకు సమాధానాలు చెప్పబోమని, ప్రజలకు తాము జవాబుదారీగా ఉంటామన్నారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభివృద్ధికి నిరోధకులేనని, నందిగామలో రోడ్ల అభివృద్ధి జరగకుండా ఉద్దేశపూర్వకంగానే కావాలని చెట్లు -ఆకులు- పిట్టల పేరుతో నానాయాగీ చేస్తున్నారని విమర్శించారు. రోడ్ల విస్తీర్ణతకు - చెట్ల తొలగింపుకు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, నగర పంచాయతీ, రెవెన్యూ డిపార్ట్మెంట్,



మాట్లాడుతున్న అరుణ్ కుమార్

విద్యుత్ డిపార్ట్మెంట్ అందరూ సంయుక్తంగా ప్రభుత్వ నిబంధనలను-ప్రమాణాలను పాటిస్తూ చెట్లను, వాటి విలువను కట్టడం జరిగిందన్నారు. బెంగళూరు లాంటి మహానగరంలో నివాసం ఉండి వచ్చారనీ, నందిగామను ఇంకా అభివద్ధి చెందనివ్వరా..? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎఎంసి ఛైర్మన్ మస్తాన్, వైసిపి పట్టణ అధ్యక్షులు దేవేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు మంచాల చంద్రశేఖర్ , వైసిపి నాయకులు యార్ల గడ్డ సత్యనారాయణ ప్రసాద్,కో ఆప్షన్ సభ్యులు ఎంవై దాసు పాల్గొన్నారు

ప్రశ్నించడం మూర్ఖత్వం కాదు : సౌమ్య

ప్రజాశక్తి-నందిగామ : ప్రశ్నించడం మూర్ఖత్వం కాదు... అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకపోవడమే మూర్ఖత్వం అని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య విమర్శించారు. నందిగామ పట్టణం కాకాని నగర్‌లో బుధవారం పట్టణ తెదేపా కౌన్సిలర్లు, తెదేపా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధి సామాన్యుడు అడిగిన ప్రశ్నకు సైతం సమాధానం చెప్పాలన్నారు. గత 15 రోజులుగా నందిగామ పట్టణంలో చెట్లు నరకడం అభివద్ధిగా చూపిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ చెట్ల నరికివేత అడ్డుకోవడం లేని, దాని వెనుక దాగి ఉన్న అవినీతిని తాము ప్రశ్నిస్తున్నామన్నారు. స్వలాభాల కోసం, సొంత ప్రయోజనాల కోసం మీ వ్యక్తులకే చెట్ల నరికివేత కార్యక్రమం అప్పచెప్పటం



మాట్లాడుతున్న తంగిరాల సౌమ్య

విచారక రమన్నారు. 30 ఏళ్ల నాటి భారీ మహా వక్షాలను అతి తక్కువగా లక్ష 16 వేల రూపాయలకు అంచనాలు ఎలా వేస్తారని, ఇంత కలపను తరలించేటప్పుడు అటవీ శాఖ దగ్గర ఉండి ఎందుకు పర్యవేక్షణ చేయలేదన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన మిమ్మల్ని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పడానికి మీకు ఇబ్బంది ఏంటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ కామసాని సత్యవతి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఏచురి రాము, వడ్డెల్లి సాంబశివరావు,టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి,కె.లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్ట

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో బుధవారం శ్రీ హనుమాన్ సీతా లక్ష్మణ సమేత శ్రీ సీతారామస్వామి అభినవ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం పండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య, అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన మురారి కవిత శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో నిర్మాణంచేసిన మందిరంలో విగ్రహాలను వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం త్రయాహ్నిక దీక్షతో ఏకకాలంలో విగ్రహాలను ప్రతిష్ట చేశారు. అనంతరం మహా పూర్ణాహుతి, కళావాహనం, గో దర్శనం,"శాంతి కళ్యాణం" క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెదముత్తేవి ముముక్షుసజన పీఠాధిపతి శ్రీ సీతారాం దంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కోసూరు గ్రామస్తులతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాలలో స్థిరపడిన గ్రామస్తులు,బంధు మిత్రులు తరలివచ్చారు. అనంతరం తుమ్మల గోపాల కష్ణమూర్తి (చిట్టబ్బాయి) సులోచన దంపతుల పేరిట వారి కుమారులు ప్రవాస భారతీయులు తుమ్మల హరినాథ్, తుమ్మల రాజకుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో మూడువేల మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా కృష్ణా జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షులు, మొవ్వ మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నన్నపనేని వీరేంద్ర హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.



ఘనంగా శిఖర ప్రతిష్టా మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం పెదప్రోలులో కొలువై ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ అమ్మవారి నూతన దేవాలయంలో శిఖర ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. నాంచారమ్మ అమ్మవారి దేవాలయంపై, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయంపై నూతన శిఖరాలు ప్రతిష్ట గావించారు. దేవాదాయ శాఖ స్థపతి సతీష్ సూచనలకు అనుగుణంగా ప్రతిష్టా మహోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆకుల వెంకట్రామయ్య, కార్యదర్శి కూరపాటి కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. వేద పండితులు కూరపాటి కోటేశ్వరరావు దంపతులు, యడ్లపల్లి లక్ష్మణరావు దంపతులచే ప్రతిష్ట మహోత్సవాలు వైభవంగా జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ అభివద్ధి కమిటీ చైర్మన్ కుర్రా గురుప్రసాద్, మాజీ సర్పంచ్ నాదెళ్ల వెంకట్రామయ్య, ప్రముఖులు శరత్చంద్ర ప్రసాద్, ఆది రాంబాబు, యడ్ల శ్రీనివాసరావు, జన్యావుల రామ్మోహన్రావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలక : కొనకళ్ల

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను వైసీపీ పార్టీలో విలీనం చేశారా అన్న అనుమానం కలుగుతున్నదని బందరు బాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ప్రశ్నించారు. బుధవారం అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్వంసకర అరాచక పాలన కొనసాగుతుందన్నారు. గత రెండు రోజుల క్రితం గన్నవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై వైసీపీ మూకలు దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేసి న నేపథ్యంలో దాడికి పాల్పడిన వారిని వదిలేసి దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని అన్నారు. ఇంతవరకు దాడికి పాల్పడిన వారిని ఎందుకు అరెస్టు చేయలేదని, అసలు గన్నవరం టిడిపి కార్యాలయం పై దాడి జరిగిందా లేదా అనేది పోలీసులు చెప్పాలని కోరారు. తన రాజకీయ జీవితంలో ఇటువంటి దుర్మార్గమైన పరిస్థితులు ఇంతవరకు చూడలేదని ఎక్కడో రాయలసీమ పల్నాడులలో జరిగిన విధ్వంసం కష్ణా జిల్లాకు వస్తుందని అనుకోలేదన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు రూపంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలసిల స్వర్ణలత పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు



మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు, బుద్ధప్రసాద్

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఉయ్యూరు : మెనూ ఛార్జీలు పెంచాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరుతూ ఉయ్యూరు మండల విద్యాశాఖ అధికారి ఐ. పద్మారాణికి మిడ్ డే మీల్స్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, శ్రీకాకుళంలో చనిపోయిన మిడ్ డే మీల్స్ వర్కర్ కి 20 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సజ్జబాలగంగాధర్, సిఐటియు(మిడ్ డే మీల్స్) నాయకులు నాగేశ్వరమ్మ ,పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ బాజీ బాబు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

తొలగించిన పిచ్చి మొక్కలు పొలాల్లో వేయడంపై ఆగ్రహం



ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కొక్కిలిగడ్డలో ఉపాధి హామీ పనులతో రైతులు ఇక్కట్ల పాలవుతున్నారు. కొక్కిలిగడ్డ గ్రామం నుంచి ప్రధాన జాతీయ రహదారి వచ్చే జిల్లా పరిషత్ రోడ్డు పైకి వచ్చిన పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలను ఉపాధి హామీ కూలీలు తొలగించారు. తొలగించిన ముళ్ళ కంపలను రోడ్డు వైపు ఉన్న వాటిని అక్కడే ఉంచేశారు. అలాగే పంట పొలాల వైపు గల పంట బోదులో వేశారు. మరి కొంతమంది పంట పొలాలలో పిచ్చి మొక్కలను వేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు అభ్యంతరం చెప్పిన పట్టించుకోలేదు. పనులను పర్యవేక్షించాల్సిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఏమి చేస్తున్నారంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా చేసిన జంగిల్ క్లియరెన్స్ పనుల వలన ఉపయోగం కంటే నష్టం ఎక్కువగా ఉన్నదని రైతులు వాపోతున్నారు.

మృతుల కుటుంబాలకు సంతాపం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు సీతాలంక గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కంచర్ల భాగ్యలక్ష్మికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ సంతాపం తెలిపారు. కంచర్ల రవి ఆర్టీసీ డిపోలో కండక్టర్గా పని చేస్తుండగా ఆయన సతీమణి భాగ్యలక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో బుద్ధ ప్రసాద్ బుధవారం వారి స్వగహానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులర్పించారు, రవి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు, అదేవిధంగా మండల పరిధిలోని రామకోటిపురం టిడిపి గ్రామ అధ్యక్షులు రేపల్లె అంకినీడు భార్య రామాకుమారి కూడా అకాల మరణం చెందడంతో బుద్ధ ప్రసాద్ వారి స్వగహానికి వెళ్లి రామకుమారి భౌతికాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులర్పించారు. అంకినీడను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట టిడిపి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూ రీ వెంకటేశ్వరరావు కర్ర సుధాకర్ ది డ ప్రసాద్ కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



భాగ్యలక్ష్మి మతదేహానికి పూలదండలు వేసి నివాళులర్పిస్తున్న బుద్ధ ప్రసాద్

తపస్సు కాల దీక్ష స్వీకరణ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు కోటగిరి లంక ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో 56 మంది క్రైస్తవ విశ్వాసులకు తపస్సు కాల దీక్ష చర్చి విచారణ గురువు ఫాదర్ సురేష్ మెర్లో చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదర్ సురేష్ మాట్లాడుతూ తపస్సు కాల దీక్ష తీసుకున్న క్రైస్తవ విశ్వాసులు భక్తి విశ్వాసం దాన గుణాలతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 రోజులపాటు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెలగాలని ఏసుక్రీస్తును స్మరించుకుంటూ బైబిల్ పట్ట నం చేయాలన్నారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంతో పాటు దాన గుణం కలిగి ఉండడంతో పాటు సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపదేశికులు సంఘ పెద్దలు క్రైస్తవ విశ్వాసులు పాల్గొన్నారు.

కిషోర్‌కుమార్‌కు డాక్టరేట్



ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న కారుమూరి కిషోర్ కుమార్‌కు అర్థశాస్త్రంలో డాక్టరేట్ లభించినట్లు ప్రిన్సిపాల్ జి దుర్గా రమేష్ తెలిపారు. కిషోర్ కుమార్ 'ఆధార్ అనుసంధానంతో రేషన్ సరుకుల పంపిణీ వల్ల ఆంధ్రప్రదేశ్లోని సామాజిక ఆర్థిక అంశాల మీద ప్రభావం' కష్ణాజిల్లా సర్వే ఆధారంగా చేసిన పరిశోధనకు గాను ఆయనకు అర్థశాస్త్రంలో డాక్టర్ ప్రధానం చేశారని తెలిపారు. ఆయన డాక్టర్ రాజశేఖర్ వద్ద పరిశోధన చేశారని, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ నుండి డాక్టర్ పొందినట్లు తెలిపారు.కిషోర్ కుమార్ కు డాక్టర్ లభించడం పట్ల కళాశాల తరపున ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు దిలీప్ కుమార్ శ్రీనివాసరావు కష్ణారావు సుబ్బారావు నాగరాజు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు

బోరు పంపులు ఏర్పాటు



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండలంలోని పలు గ్రామాల ప్రజల నీటి అవసరం తీర్చుటకు రూ.60 వేల ఖర్చుతో మచిలీపట్నం నవకాంతి సొసైటీ ఆధ్వర్యంలో మండలంలోని బొర్రపోతుపాలెం, పిల్లగొల్లవారిపాలెం, పాతరెడ్డిపాలెం, కొత్తరెడ్డిపాలెం, మంగినపూడి బీచ్, మున్నగుచోట్ల 5 బోరింగ్ పంపులు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమములో సొసైటి జనరల్ సెక్రటలో పల్లికొండ మణిలాల్, సభ్యులు బుస్సా రవికుమార్, సురేశ్, నాని బాబు, గ్రామ పెద్దలు , మహిళలు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్రా మొబైల్ వాహనాలు అందజేత

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అనాసాగరానికి చెందిన దామల కొండ అనే లబ్ధిదారునికి ప్రభుత్వ సబ్సిడీతో మంజూరైన ఫిష్ ఆంధ్ర మొబైల్ వాహనాన్ని నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం అందజేశారు . ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వినియోగదారుల ముంగిటకే చేపలు, రొయ్యలు విక్రయ వాహనాలను చేరేలా ప్రభుత్వ సబ్సిడీతో అందజేస్తూ నిరుద్యోగులు, యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే నిరుద్యోగ యువతకు 40 నుంచి 60 శాతం సబ్సిడీపై మొబైల్ త్రీ వీలర్ ఫిష్ వెండింగ్ కార్ట్స్, ఫోర్ వీలర్ మొబైల్ ఫిష్ అండ్ ఫుడ్ వెండింగ్ వెహికల్స్ ను అందజేస్తుందన్నారు. వాహనం ధరలో 10 శాతం లబ్ధిదారులు చెల్లిస్తే, మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా సమకూరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పాకాలపాటి కిరణ్, నాయకులు చిరుమామిళ్ల చిన్ని, జిల్లా ఫిషరీస్ అధికారి నాగరాజు, ఏడిఐ చక్రాణి, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్ లెనిన్ బాబు, ఫీల్డ్ మాన్ రంగారావు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు ..

బాధ్యతల స్వీకారం

ప్రజాశక్తి -తిరువూరు : విద్యుత్ శాఖ తిరువూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సబ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎడిఇ)గా పి.రామకష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్ప టి వరకు తిరువూరు ఎడిఇ పనిచేసిన తాతా పోతరాజు నూజివీడుకు బదిలీ అవ్వగా నూజివీడు నుండి బదిలీపై పి.రామకష్ణ నియమితులయ్యారు. ఈసందర్భంగా కంభం పాడు అసిస్టెంట్ ఇంజనీర్ పి.నాగరాజు, జూనియర్ ఇంజనీర్ డి .అనంద్ కుమార్, ఉద్యోగ సంఘాల నాయకులు జె కోటేశ్వరరా వు, డి అప్పారావు తదితరులు ఎడిఇ ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో కూడా రామకష్ణ తిరువూరు ఎడిఇ పనిచేశారు.

సాగునీరు అందించాలి : చంద్రశేఖర్

ప్రజాశక్తి-వత్సవాయి: పంటలు పూర్తయ్యేంత వరకు దాములూరు మేజర్ కాలువకు సాగు నీరు అందించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మండపూడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. వత్సవాయి రైతు సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దాములూరు మేజర్ కాలువ కింద వేములనర్వ, వత్సవాయి, ఖమ్మంపాడు, తాళ్లూరు, మాచినేని పాలెం, జొన్నలగడ్డ, దాములూరు వరకు సాగునీరు అందక మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాములూరు మేజర్ కాలువ కింద వార బందిని ఎత్తివేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి చిరుమామిళ్ల హనుమంతరావు, కౌలురైతు సంఘం మండల అధ్యక్షులు తమ్మినేని రమేష్, కనకపూడి పటేల్, బి.రాము, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు రేస్ సైకిల్ అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేట ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ ఉపాధ్యాయులు పాఠశాలలో క్రీడాకారులకు సుమారు రూ.40 వేలు విలువైన రేస్ సైకిల్‌ను అందజేసి తమ క్రీడా స్ఫూర్తిని చాటుకున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సైక్లింగ్ పోటీల్లో పాఠశాల బాలబాలికలు వివిధ విభాగాల్లో పతకాలు సాధించారు. దీంతో ఉపాధ్యాయులు స్పందించి రూ.40 వేల వ్యయంతో రేస్ సైకిల్‌ను విద్యార్థులకు బుధవారం పాఠశాలలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.ఇందిర, సిహెచ్ రాజశేఖర్, జె.ఆనందకుమార్, కె.శ్రీనివాస్, కె.కృష్ణ, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.వి.సత్యప్రసాద్ పాల్గొన్నారు.



మార్చిలో విఎంసి బడ్జెట్ సమావేశం?

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్ (2023-24) కౌన్సిల్ సమావేశం వచ్చే నెల రెండో వారంలో జరిగే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఈ నెల చివరి నాటికి స్టాండింగ్ కమిటీలో చర్చించి, ఒక నిర్ణయానికి వచ్చిన అనంతరం బడ్జెట్‌పై కౌన్సిల్‌ను నిర్వహించాలనే దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. రాబోయే ఆర్థిక సంవత్సరం జమా-ఖర్చులకు సంబంధించి ఆయా విభాగాల ఉన్నతాధికారుల నుంచి వారి పరిధిలోని సమాచారాన్ని పూర్తి స్థాయిలో సేకరించి, అకౌంట్స్ విభాగానికి అందజేసి బడ్జెట్ రూపకల్పనపై తుదిమెరుగులు దిద్దుతున్నట్లు తెలిసింది. విఎంసి ఏర్పడిన దగ్గర నుంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తేదీల వివరాలను సేకరించాలని సెక్రటరీ సెల్‌ను నగర కమిషనర్ ఆదేశించారు. జమా-ఖర్చుల వాస్తవ అంచనాలకు విరుద్ధంగా బడ్జెట్ రూపకల్పన చేయవద్దని కమిషనర్ సూచన చేసినట్లు తెలిసింది.

త్వరలో ఘర్ ఘర్ కో జనసేన

ప్రజాశక్తి-భవానీపురం: జనసేన పార్టీని ప్రజల్లో మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి షేక్ గయాజుద్దీన్ (ఐజా) తెలిపారు. త్వరలో ఘర్ ఘర్ కో జనసేన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుధవారం భవానీపురంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనలో భాగంగా లక్షలాది రూపాయల సొంత ఖర్చుతో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. తాను జనసేన పార్టీ అభివృద్ధి కోసం గట్టిగా నిలబడి పనిచేస్తుంటే నగర అధ్యక్షుడు పోతిన వెంకటమహేష్ 40వ డివిజన్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న తన స్థానంలో వేరే వ్యక్తిని కూర్చోబెట్టి జనసేన సభ్యత్వ నమోదు చేయడం సమంజసం కాదన్నారు. తాను ఏ సామాజిక సేవా కార్యక్రమం చేసిన జనసేన కోసమేనని గయాజుద్దీన్ చెప్పారు. తమకు ఇష్టం లేని నాయకులపై కోవర్టులంటూ ముద్ర వేసి అణగదొక్కాలని చూసే సంస్కృతిని కొంతమంది నాయకులు ఇప్పటికైనా విడనాడాలని సలహా ఇచ్చారు.



దేశ సేవలో స్కౌట్స్, గైడ్స్ ముందుండాలి : మేయర్



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-భవానీపురం: దేశ సేవలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ముందుండాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం భవానీపురంలోని నేతాజీ హైస్కూల్లో 'వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ థింకింగ్ డే' సెలబ్రేషన్స్ నిర్వహించారు. మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండర్ రాబర్ట్ స్టీవెన్ సన్ స్మిత్ బెడెన్ పవెల్, ఆయన సతీమణి రీటా స్మిత్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్‌కు స్కూల్ ప్రిన్సిపల్ కె.అరుణకుమారి పూలమొక్కను బహుకరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వంటి విభాగాల్లో విద్యార్థులు చేరి సోషల్ సర్వీస్ కార్యక్రమాల్లో పాల్గొని దేశానికి, రాష్ట్రానికి మంచి సేవలందించాలని కోరారు. ఎపి స్టేట్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసిస్టెంట్ స్టేట్ కమిషనర్ డి.ప్రసాద్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని, తోటి వారిని ఆదుకోవడమే స్కౌట్స్, గైడ్స్ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్నిఘనంగా నిర్వహించిన నేతాజీ హైస్కూల్ ఛైర్మన్ కె..తిరుపతిరెడ్డిని ఆయన అభినందించారు. నేతాజీ హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన రాజ పురస్కారం అవార్డుకు ఎంపిక అయ్యారని, త్వరలోనే రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకుంటారని ఆయన వివరించారు. ప్రముఖ న్యాయవాది బాయన హేరంబకుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో నేతాజీ హైస్కూల్ ఛైర్మన్ కె.తిరుపతిరెడ్డి, ఏపీబిఎస్‌జి ప్రముఖులు కెపిఆర్‌బి శర్మ, డిఎల్ నారాయణ, ఇండియన్ నేవీ అవార్డు గ్రహీత షేక్ మస్తాన్, రిటైర్డ్ ఆర్మీ అధికారి కే.కే.నరసింహారావు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నాయకులు ఎస్కే అబ్దుల్ కరీం, నేతాజీ హైస్కూల్ డైరెక్టర్లు కే.రాజేష్, కే.దినేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు సంబంధించిన ఎగ్జిబిషన్ ఎంతో ఆకర్షణగా నిలిచింది.

కస్తూరిబా గాంధీకి నివాళి

ప్రజాశక్తి-భవానీపురం: కస్తూరి బా 79వ వర్థంతి సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్‌లో గల "గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆశ్రమం" నిర్వాహకులు గాంధీ నాగరాజన్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బుధవారం కస్తూరిబా చిత్రపటానికి నాగరాజన్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నాగరాజన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవిత భాగస్వామి కస్తూర్బా గాంధీజీకి అండగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాంధీ అనుచరులు భారతమ్మ పాల్గొన్నారు.



మద్దులపర్వలో 'వసంత' పర్యటన

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: రెడ్డిగూడెం మండలంలోని మద్దులపర్వలో బుధవారం రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కాసేపు సరదగా గడిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు బలగాని తిరుపతిరావు పాల్గొన్నారు.



కృష్ణయ్యకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: విజయవాడ రూరల్ మండలం లోని నిడమానూరు గ్రామానికి రాజ్యసభ సభ్యులు ఆర్.కష్ణయ్య బుధవారం ఓ కార్యక్రమంకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శీలం రంగారావు, పిఎసిఎస్. ఛైర్మన్ బొప్పన కృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. పార్లమెంట్ ద్వారా రాష్ట్రనికి మరింతగా సేవలు అందించాలని రంగారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు మోర్ల మహీధర్, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తుశ్రమల కాలం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గుడ్‌ఫ్రైడేకి ముందు 40 రోజుల పాటు కొనసాగే క్రీస్తు శ్రమల కాలం (తపస్సు కాలం) బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. పటమటలోని నిర్మలా హైస్కూల్ వద్ద గల సెయింట్ పాల్స్ కథెడ్రల్ చర్చిలో విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి రాజారావు, మోన్సిగ్నోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్ దీక్షలను బుధవారం ప్రారంభించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న క్రైస్తవులు విభూది ప్రార్థనలతో దీక్షలను తీసుకున్నారు. అనంతరం బిషప్ రాజారావు మాట్లాడుతూ 40 రోజల పాటు కొనసాగే క్రీస్తు శ్రమల కాలంలో ప్రతి క్రైస్తవుడు ఉపవాసం ఆచరిస్తూ విధేయులుగా ఉండాలని పిలుపునిచ్చారు. క్రైస్తవులు దురవాట్లకు స్వస్తి పలికి మంచి కార్యక్రమాలను చేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. క్రీస్తు మాలధారణ తీసుకున్న వారు నియమాలు పాటించాలన్నారు. అనంతరం సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణ కర్తలు ఫాదర్ మువ్వల ప్రసాద్ ఆధ్వర్యంలో పరిశుద్ధ సిలువ మార్గం ఆచరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ తెలగతోటి పౌలు పాల్గొన్నారు.



బెజవాడ ధాబాకు బిజినెస్ మింట్ అవార్డు



ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: బెజవాడ ధాబా మల్టీ క్యూషన్ రెస్టారెంట్‌కు 'బిజినెస్‌మింట్-2023' అవార్డు లభించిందని రెస్టారెంట్ అధినేత వైకుంఠ వాసవరావు ముక్కు తెలిపారు. బెంజిసర్కిల్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా గల రెస్టారెంట్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భోజన ప్రియులకు ఆంధ్రా వంటకాలతో పాటు, సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ వంటకాలను రుచి చూపించడంలో చక్కటి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నందుకు ఈ అవార్డు తమకు లభించిందని తెలిపారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన రెస్టారెంట్ ప్రస్తుతం నగరంలో నాలుగు ప్రాంతాలకు విస్తరించిందని తెలిపారు. గత 15 ఏళ్లుగా తాను హోటల్ ఇండస్ట్రీలో ఉండటం కారణంగా నగర వాసులకు చక్కటి రుచికరమైన వంటకాలు నాణ్యతతో అందించడంతో పాటు మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో బెజవాడ ధాబాను ప్రారంభించినట్లు తెలిపారు. సాధారణంగా ధాబా అంటే రోడ్లు పక్కన ఉంటుందని అందరూ అనుకుంటారని అలా కాకుండా ఎసిలో దాభా ఉండే విధంగా తమ రెస్టారెంట్లను తీర్చిదిద్దినట్లు తెలిపారు. తమ వద్ద నార్త్ ఇండియన్, సౌత్ ఇండియన్ వంటకాలతో పాటు పెళ్లి భోజనం, బాహుబలి తాళి, మందీస్ ప్రత్యేకత అన్నారు. గత ఏడాది కూడా తమ రెస్టారెంట్‌కు బెస్ట్ ఫ్యామిలీ రెస్టారెంట్ అవార్డు వచ్చిందని తెలిపారు.



జగన్మోహనరావుకు అవార్డుల పరంపర

ప్రజాశక్తి-భవానీపురం: గిరిజనుల జీవితాలపై అనేక చిత్రాలను చిత్రీకరిస్తున్న విజయవాడ భవానీపురం, హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన 'గిరిజన గీతశిల్పి' బొండా జగన్మోహనరావుకు తాజాగా మూడు ప్రతిష్టాత్మక సంస్థల అవార్డులు లభించాయి. ఢిల్లీలోని శౌర్యభారత్ సంస్థ వారి ప్రతిష్టాత్మకమైన ది గ్లోబల్ హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెస్టీజియస్, అలాగే మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారి ఎపిజె అబ్దుల్ కలాం అవార్డు, లక్నోలోని కళాగౌరవ్ సమ్మాన్ సంస్థ వారి రాష్ట్రీయ మహాత్మాగాంధీ రత్న అవార్డులను బొండా అందుకున్నారు. ఈ సందర్భంగా బొండా జగన్మోహనరావు మాట్లాడుతూ వివిధ సామాజిక అంశాలపై తాను గీచిన చిత్రాలకు గాను ఇప్పటివరకూ తనకు వందకు పైగా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయని వివరించారు. గిరిజనుల జీవితాలను ప్రపంచానికి చాటిచెప్పేలా తన చిత్రాలు ప్రశంసలు అందుకోవడం చాలా సంతృప్తిని కలుగజేస్తోందన్నారు.

పార్టీకి విరుద్ధంగా పని చేస్తే చర్యలు తప్పవు : పోతిన

ప్రజాశక్తి-వన్‌టౌన్: జనసేన పార్టీ భవిష్యత్ ప్రయోజనాలను దెబ్బతీసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని రాష్ట్ర అధికార ప్రతినిది పోతిన వెంకటమహేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడో విడత క్రియాశీలక సభ్యత్వం నమోదు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రస్తుత తరుణంలో పార్టీ ఆమోదం లేకుండా స్వయం ప్రకటిత నాయకులు సొంతంగా కార్యక్రమాలు రూపొందించుకుంటూ పార్టీని గందరగోళపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని, ఇచ్చిన పదవీ బాధ్యతలకు భిన్నంగా పరిధి దాటి పార్టీ భవిష్యత్తు ప్రయోజనాలను దెబ్బతీసే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

41, 42 డివిజన్లలో వెలంపల్లి పర్యటన

ప్రజాశక్తి-భవానీపురం: 41, 42 డివిజన్లలో ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఇబ్బందులను, మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూరెండు డివిజన్లలో అభివద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలలో నీళ్ల నిల్వకుండా రోడ్లను, డ్రైన్లను అభివద్ధి చేయాలని, దర్గా ప్రాంతంలో టాయిలెట్స్ నిర్మాణం రంజాన్ లోపు పూర్తిచేయాలని, బరియల్ గ్రౌండ్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు పడిగపాటి చైతన్యరెడ్డి, ఎం.డి.ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
గురువారం 23 ఫిబ్రవరి 2023

విజయవంతంగా శస్త్రచికిత్స

ప్రజాశక్తి-ఉయ్యూరు

పెల్విక్ ఫ్రాక్చర్(తుంటే పై భాగము) శస్త్ర చికిత్స విజయవంతంగా చేశామని ఆర్థోపెడిక్ నిపుణులు, హెూప్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం జాన్ డేవిడ్ తెలిపారు.



మాట్లాడుతున్న డాక్టర్ ఎం.జాన్‌డేవిడ్

పమిడిముక్కల మండలానికి చెందిన ఎం దుర్గాప్రసాదరావు(80) బాత్రూంలో కాలుజారి పడిపోవడం వలన పెల్విక్ ఫ్యాక్చర్ అయ్యిందన్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో శాస్త్ర చికిత్స అవసరమై తన బందంతో ఆపరేషన్ను విజయవంతంగా పూర్తి చేసినట్లు జాన్ డేవిడ్ తెలిపారు. పెల్విక్ ఫ్రాక్చర్ను ఎనర్జీ ఫ్రాక్చర్ అంటారని, యంగ్ బుర్జిస్ ఎల్ సి 2 ఫ్రాక్చర్ గా క్లాసిఫైడ్ చేయబడిందన్నారు. అత్యంత సంక్లిష్టమైన ఆపరేషన్ సమయంలో సమస్యలు తలెత్తకుండా వాటిని అధికమించి ఆపరేషన్ సమర్థవంతంగా విజయవంతం చేశామని డాక్టర్ జాన్ డేవిడ్ తెలిపారు.

గృహాలకు రుణాలు మంజూరుచేయాలి

ప్రజాశక్తి-గన్నవరం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్నకాలనీల్లో గృహాల నిర్మాణానికి డిఆర్‌డిఎ ద్వారా రుణాలు మంజూరుచేయాలని ఎంపిడిఒ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శేషగిరిరావు

జి.ఎస్.వి.శేషగిరిరావు కోరారు. ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో ఇళ్ల నిర్మాణాలపై ఎపిఎం ఎం.సాంబశివరావు ఆధ్వర్యంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు (సిసి), విఒఎలు, లబ్ధిదారులతో బుధవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులు ఉగాది నాటికి ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.


జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో స్టేడియం క్రీడాకారులకు బహుమతులు

ప్రజాశక్తి-గుడివాడ

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో జరిగిన 42వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో స్టేడియం అథ్లెటిక్స్‌లో 45 సంవత్సరాల పైబడిన కీడాకారులు ఛాంపియన్లుగా నిలవడం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ తెలిపారు. స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో క్రీడాకారులు కె.వి.నాగులు, టి.వెంకటేశ్వర్లు, సి.హెచ్ అప్పలస్వామి, జి.పి.చౌదరి, పి.సుధాకర్, కె.వెంకటేశ్వరరావు, వి.రామ్‌ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఛాంప్స్‌గా గుడివాడ వెయిట్‌లిఫ్టర్లు

ఇటీవల కృష్ణాజిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి వెయిట్, పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఎన్‌టిఆర్ స్టేడియం జిమ్‌కు చెందిన వెయిట్ లిఫ్టర్లు ఛాంపియన్లుగా నిలిచిన ఎం.కుమార్‌రాజా, జి.సుభాషిణి, బి.మణిదీపక్‌లు వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించటం అభినందనీయమని ఎన్‌టిఆర్ కమిటీ ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్ తెలిపారు. పవర్‌లిఫ్టింగ్‌లో ఎం.కుమార్‌రాజా, పి.జాన్‌బాబు, ఎ.మోహనకృష్ణ, కె.జ్యోత్స్నలు బంగారు పతకం సాధించడం గొప్ప విషయమని స్డేడియం కమిటి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిమ్ కోచ్ మారెళ్ళ వెంకటేశ్వరరావు, సంపా ఉషాకుమారి, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత

తోట్లవల్లూరు మండల పరిషత్ సమావేశంలో ఎంఎల్‌ఎ కైలే

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజమణి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నవరత్న పథకాల ద్వారా అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు పెద్దపీట వేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. ఆర్ బి కే కేంద్రాల ద్వారా రైతులకు రావాల్సిన సబ్సిడీలపై విత్తనాలు, యంత్ర పరికరాలు, ఎరువులను సకాలంలో అందించి ఉపయోగకరంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. నియోజకవర్గ కేంద్రమైన పామర్రు పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అభివృద్ధి చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. నవరత్నాలు-పేదలందరికి ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న వైఎస్సార్‌కాలనీల్లో గృహనిర్మాణాలను పెద్దఎత్తున చేపట్టారన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేసిందన్నారు. శిథిలమైన రోడ్లకు మరమ్మతులు, కొత్త రోడ్లను ఏర్పాటుచేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, విద్యా, వైద్యం, పెన్షన్లు, ప్రజాసంక్షేమంపై ప్రత్యేకమైన దృష్టి సారించిందన్నారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ఇచ్చిన వివరణ ఆయన కూలంకషంగా పరిశీలించి ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను త్వరతగా తన పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్ఇ బి, ఎక్సైజ్ శాఖలకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో పర్యటించి గంజాయి, మాదకద్రవ్యాలు వంటివి యువతకు చేరకుండా నిరోధించాలని దీనిపై ప్రత్యేక దష్టి సారించాలని వారికి సూచించారు. జెడ్పీటీసీ సభ్యులు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో స్వర్ణలత, తహశీల్దార్ వెంకట శివయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిర్మాణాలు సరే..మౌలిక వసతులేవీ?

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాలనీలో మౌలిక వసతులు మృగ్యమవుతున్నాయి. గన్నవరం నియోజకవర్గంలో కనీసం పునాదులు కూడా పూర్తికాని నిర్మాణాలున్నాయి. కొన్ని చోట్లయితే పట్టాలున్నాయి కానీ, స్థలాలేని అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. పాలకులు, దశలోనే అధికారులు నిర్లక్ష్యంతో ఇళ్ల నిర్మాణాలు జరగడం లేదు. కనీసం గృహ నిర్మాణాలు చేపట్టాలంటే తాగునీరు. రహదారులు, విద్యుత్ అవసరం కాగా రహదారుల పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు..? జగనన్న కాలనీలో గహనిర్మాణాలు సరే కానీ కనీసం మౌళిక సదుపాయాలు ఏవని గహ లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. గహ లబ్ధిదారులకు నివేశన పట్టాలను అందజేసి 2 సంవత్సరాలు గడుస్తున్నాయి. జగనన్న లే అవుట్లలో కనీస మౌళిక సదుపాయాలు ఏర్పాటు అవటం లేదు. జగనన్న కాలనీల్లో రహదార్లు లేవు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తి చూపకపోగా గహ నిర్మాణాలు చేపట్టకపోతే లబ్ధిదారుల నుండి స్థలాలను వెనక్కి తీసుకుంటామని బెదిరిస్తూ ప్రతి నెల సమావేశాలు, సభలు నిర్వహిస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జగనన్న కాలనీలలో గహ నిర్మాణాలు చేపట్టాలంటే తాగునీరు, రహదార్లు, విద్యుత్ అవసరం కాగా రహదారుల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నా విద్యుత్ సౌకర్యం లేనే లేదు. మంచినీటి సౌకర్యం మాత్రం కొన్ని రహదారులలో మాత్రమే ఏర్పాటు చేశారు. జనవరి నెల నుండి గృహ నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులు ముందుకు రాగా ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇనుము, సిమెంట్, ఇసుక, ఇటుక రాయి వంటి మెటీరియల్‌ను లబ్ధిదారులు చేర్చుకోవాలంటే అధిక వ్యయం వెచ్చిస్తూ.. పడరాని పాట్లు పడుతూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం కాలనీల్లోకి వెళ్లే ప్రధాన రహదారులైనా అధికారులు అభివృద్ధి చేస్తే కొంతమేర ఊరట కలుగుతుందని లబ్ధిదారులు అభిప్రాయపడుతున్నారు. సభలు, సమావేశాలు పెట్టినప్పుడు అధికారులు మాత్రం మౌలిక వసతులన్నీ 10 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పే మాటలు ప్రకటనలకే సరిగా ఉంటున్నాయనే



వి వ ం ం ్ శ ల ం వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ లైన్లు లేకపోవడంతో చాలా గ్రామాల్లో గృహ నిర్మాణాలు సాగడం లేదు. కొన్ని గ్రామాల్లో నామమాత్రంగా విద్యుత్ నిర్మాణాలు చేసి వదిలేశారు. కొన్నిచోట్ల గ్రావెల్ పోసి రోడ్లు వదిలేశారు. మరికొన్ని గ్రామాల్లో రోడ్లులేక ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు పడుతున్నారు. బుద్ధవరం, కేసరపల్లి, తెంపల్లి, మర్లపాలెం, ముస్తాబాద్, తేలప్రోలు, మానికొండ, ఆరుగొలను, బాపులపాడు, చిరివాడ గ్రామాల్లో చాలామందికి పట్టాలు ఇచ్చారు కానీ స్థలం కూడా చూపించలేదని లబ్ధిదారులు చెప్తున్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు నిధుల కొరత ఉంటుందోని అధికారులు చెప్పకనే చెబుతున్నారు. కొన్ని గ్రామాల్లోని లే అవుట్లలో లైట్లు లేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. కొండపావులూరు ఏరియాలో మామిడితోటలో ఇచ్చిన జగనన్న అవుట్లో విష సర్పాలు సంచరిస్తున్నాయని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

నెలఖరులోగా ఓటుకార్డుతో ఆధార్ అనుసంధానం

డిఆర్‌ఒ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో కొనసాగుతున్న ఓటర్ ఐడితో ఆధార్ అనుసంధాన ప్రక్రియ ఫిబ్రవరి నెలఖరుకల్లా పూర్తి చేయాలని జిల్లా



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు

రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లాలోని బిఎల్‌ఒలతో జరిగిన మధ్యంతర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుకున్న సమయానికి ఓటర్ ఐడితో ఆధార్ అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తప్పబోవని హెచ్చరించారు. వారం రోజుల్లో పక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సెల్ తహశీల్దార్ ఎం.హరనాథ్, సిబ్బంది ఎం వి.శ్యామ్‌నాథ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మేడూరు సర్పంచ్ స్వర్ణలత

ప్రజాశక్తి-పమిడిముక్కల

పేదల సంక్షేమమే రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పమిడిముక్కల మండలం మేడూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ గొరికిపూడి స్వర్ణలత చెప్పారు. ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనే కాకుండా నవతర్నత పథకాలతోపాటుగా కొత్తగా అనేక పథకాలను



ప్రవేశపెట్టి సంక్షేమం అంటే ఏమిటో చేసి చూపిస్తున్నారన్నారు. ప్రజలంతా మరోసారి సిఎం జగన్మోహనరెడ్డికి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో పామర్రు నియోజకవర్గంలో శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సిఎం జగన్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆశీస్సులతో తాను అభివృద్ధి, సంక్షేమం కోసం కృషిచేస్తున్నానన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మేడూరు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు సంరక్షణకు చర్యలు తీసుకున్నామన్నారు. వాటికి ట్రీగార్డులు కూడా ఏర్పాటుచేస్తున్నామన్నారు. మేడూరు గ్రామ సర్వతోముఖాభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నానన్నారు. గ్రామంలోని ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా వివరించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో కేసరపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గన్నవరం

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పవర్, వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కేసరపల్లి హైస్కూల్ విద్యార్థులు బహుమతులు కైవసం చేసుకున్నారు. 9 తరగతి విద్యార్థిని సహస్ర గోల్డ్, కె.క్రాంతి కుమారి బ్రౌంజ్, 8 తరగతి విద్యార్థిని ఆర్.హవీల్ బ్రౌంజ్, నాగరాజు సిల్వర్ మెడల్ సాధించారు. విద్యార్థులు, టీచర్‌ను కేసరపల్లి వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ పంచాయతీ సభ్యురాలు మూల్పూరు మాధవన్ అభినందించారు.

ఇద్దరు దుర్గగుడి ఉద్యోగుల సస్పెన్షన్ ?

ప్రజాశక్తి - వన్‌టౌన్ : విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో ఈనెల 18వ తేదీ శివరాత్రి సందర్భంగా మహామండపం కింద గల ప్రసాదాల కౌంటర్‌లో అనధికారిక పులిహోర ప్రసాదం విక్రయిస్తున్నట్లు ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై అధికారులు స్పందించారు. లడ్డూ, ఇతర ప్రసాదాలకు కంప్యూటర్ బిల్లు ఇచ్చిన ప్రసాదాల కౌంటర్ అధికారులు పులిహోర ప్రసాదానికి డబ్బులు తీసుకుని కంప్యూటర్ బిల్లు ఇవ్వలేదు. దీనిపై 'ప్రజాశక్తి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన దుర్గగుడి అధికారులు ప్రసాదాల తయారీ సూపరింటెండెంట్ భాగ్యజ్యోతి, గుమస్తా రామకోటేశ్వరరావులను బుధవారం సస్పెండ్ చేసినట్లు తెలిసింది. అయితే అసలు ప్రసాదాల కౌంటర్‌లోని వారిని, సంబంధిత వ్యక్తులను వదిలేసి ప్రసాదాల తయారీ కేంద్రానికి చెందిన వారిని బాధ్యులు చేయడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఇఒను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఫోన్ అందుబాటులోకి రాలేదు.

1 నుండి ఎంబివికెలో టైలరింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఆధ్వర్యాన మార్చి 1వ తేదీ నుండి టైలరింగ్ శిక్షణ ప్రారంభించనున్నారు. ఎంబివికె మహిళా శిక్షణా విభాగం ఆధ్వర్యాన టైలరింగ్, బ్యూటిఫికేషన్, ఎంబ్రాయిడరి, పెయింటింగ్ తదితర రకాల శిక్షణలు ఇచ్చి సర్టిఫికెట్లను అందజేస్తున్నారు. టైలరింగ్ శిక్షణలో ఇప్పటికే 5 బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను ఇచ్చారు. దీనిలో భాగంగా మార్చి 1వ తేదీ నుండి ప్రారంభమయ్యే టైలరింగ్ శిక్షణ తీసుకునేందుకు ఆసక్తి గలవారు ఈనెల 28 వ తేదీలోపు విజయవాడ గవర్నరుపేట రాఘవయ్య పార్కు సమీపంలోని ఎంబివికె కార్యాలయంలో పేర్లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఇతర వివరాలకు 0866-2578044 ఫోన్ నెంబరులో సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

నూతన గవర్నర్‌కు మంత్రి జోగి స్వాగతం

ప్రజాశక్తి - గన్నవరం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న ఎస్ అబ్దుల్ నజీర్‌కు బుధవారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోపాటు కృష్ణాజిల్లా, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన రాష్ట్ర గహ నిర్మాణా శాఖా మంత్రి జోగి రమేష్, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎస్‌పి పి.జాషువా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాధిత సింగ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, శాసన మండలి సభ్యులు డాక్టర్ ఎం.అరుణ్ కుమార్, ఎండి రుహుల్లా, శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్, విజయవాడ నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ కాంతి రాణా టాటా తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.అలాగే గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ దంపతులకు బుధవారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈకార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పలువురు ప్రజాప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు బోల్తా

మొదటి పేజీ తరువాయి

బస్సులో ఎసి కూడా పని చేయడం లేదు. దీనిని గమనించిన బస్సులోని పలువురు ప్రయాణికులు బస్సు ఆపాలని డ్రైవర్‌ను కోరారు. ఈ రకంగా ఉన్న బస్సును నడిపితే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని పలువురు ప్రయాణికులు హెచ్చరించారు. దీంతో డ్రైవర్ జగ్గయ్యపేట డిపో అధికారులకు బస్సు పరిస్థితిని వివరించారు. అయితే ఏదో ఒక రకంగా చిన్న బస్సును జగ్గయ్యపేట చేరుకుంటే లైట్లు బాగు చేయొచ్చని ఆ డిపో అధికారులు డ్రైవర్‌కు సూచించారు. దీంతో డ్రైవర్ బస్సును కొనసాగించడంతో ఐదారు నిమిషాలకే ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సు కండషన్‌ను దృష్టిలో ఉంచుకొని అక్కడే నిలుపుదల చేసి, ప్రయాణికులను వేరే సర్వీసులోకి మార్పు చేసినట్లయితే ఈ ఘటన జరిగేది కాదని బాధిత ప్రయాణికులు వివరిస్తున్నారు. అంతేగాక పడిపోయిన బస్సును క్రేన్ సాయంతో పైకి లేపుతున్న సమయంలో కూడా తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. బస్సును పైకి లేపుతున్న సమయంలో అదుపు తప్పి మళ్లీ కింద పడింది. ఈ సమయంలోనే ఆదిత్య అనే ప్రయాణికుడు చెయ్యి బస్సు కింద పడి నుజ్జునుజ్జయింది. ఐసిఐసిఐ బ్యాంక్ హెచ్‌ఆర్‌గా పనిచేస్తున్న తోట ఆదిత్య కృష్ణాజిల్లా మచిలీపట్నంలో నూతన బ్రాంచ్‌ను ప్రారంభించి, హైదరాబాద్‌కు తిరిగి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఆదిత్య విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నాడు. ఆదిత్య తండ్రి శ్రీనివాసరావు నరసరావుపేట ఆర్‌టిసి డిపోలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తుండటం గమనార్హం. కుమారుడు చేతిని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. చిల్లకల్లు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ మండల కేంద్రాల్లో

24న ధర్నాలను విజయవంతం చేయండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ పిలుపు

ప్రజాశక్తి - విజయవాడ : కేంద్రబడ్జెట్‌లో సబ్సిడీల కోత, ఉపాధి కల్పన, నిధుల కేటాయింపు, సంక్షేమ పథకాల కోత, ప్రభుత్వరంగంలో వాటాల అమ్మకాలు, మన రాష్ట్రానికి చేసిన అన్యాయంపై నిరసిస్తూ, దేశసంపదను అదానికి కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని మండల కమిటీలు ధర్నాలు నిర్వహించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కష్ణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందుకుగాను ఇప్పటి నుండే ప్రజల వద్దకు వెళ్ళి ప్రచారం చేయాలని కోరారు. ప్రజల సంపదను అదానీకి దోచిపెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ఎండగట్టేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడీ నాయకత్వాన ప్రజలకు నష్టం చేస్తూ, కార్పొరేట్లకు మేలు చేసే బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందనీ, గత రెండేళ్లుగా కరోనా ప్రభావంతో అల్లాడిన కార్మికులకు, ఉద్యోగులకు, రైతులకు, మహిళలకు, యువతకు, వివిధ సామాజిక తరగతులకు, సామాన్య ప్రజానీకానికి ఈ బడ్జెట్‌లో మేలు జరగకపోగా, అన్యాయం జరిగిందని తెలిపారు. ఎప్పటిలాగానే వరాలు కార్పొరేట్లకు, భారాలు ప్రజలకు ఇచ్చిందని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కోత, విద్యా, వైద్య రంగంలో కోత, రైతులకు ఇచ్చే సహాయంలో కోత విధించిడమే కాకుండా భారాలు మోపిందని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్‌లపై ఎక్సైజ్ పన్ను రూపంలో రూ.3.39 లక్షల కోట్లు వసూలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. దేశ సంపదలో 41 శాతం కేవలం ఆర్థికంగా ఎదిగిన ఒక శాతం మంది చేతుల్లో ఉందని వివరించారు. కానీ కార్పొరేట్ ఆదాయ పన్ను తగ్గించి, రూ.17.86 లక్షల కోట్ల అప్పులు తీసేస్తామని కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర విభజనతో నష్టపోయిన మన రాష్ట్రానికి విభజన చట్టంలో ఇచ్చిన హామీల మేరకు కేటాయింపులు, విశాఖ ఉక్కు, కడప ఉక్క పరిశ్రమ, రాజధాని నిర్మాణానికి ఇవ్వాల్సిన నిధులు గురించి ఈ బడ్జెట్లో చర్చించలేదని పేర్కొన్నారు. దీంతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రజలపై భారాలు పెరుగుతాయని పేర్కొన్నారు. నిరుద్యోగం మరింత పెరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ఈనెల 24న జరిగే ధర్నాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని డి.వి.కృష్ణ కోరారు.



మచిలీపట్నంలో చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్ బాషా

లా నేస్తం యువ న్యాయవాదులకు వరం

- ఎన్‌టిఆర్, కృష్ణా కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్
- 554 మందికి రూ.27.20 లక్షలు జమ

ప్రజాశక్తి - విజయవాడ, కలెక్టరేట్ (కృష్ణా)

జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహించేందుకు, వృత్తిపరంగా ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని న్యాయవాది వృత్తిలో స్థిరపడేందుకు ప్రభుత్వం వైఎస్ఆర్ లా నేస్తం ద్వారా ఆర్థిక సాయం అందిస్తోందని ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టర్లు ఎస్.డిల్లీరావు, పి.రంజిత్ బాషా అన్నారు. వైఎస్ఆర్ లా నేస్తం మూడో విడత నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బుధవారం విడుదల చేశారు. ఈ పథకం కింద రాష్ట్రంలో అర్హులైన 2,011 మంది జూనియర్ న్యాయవాదులకు రూ.కోటీ 50 వేలను ప్రభుత్వం విడుదల చేసింది. సిఎం వైఎస్ జగన్ తన క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి ఆ మొత్తాన్ని జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి జమ చేశారు. దీనిలో భాగంగా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో 554 మంది యువ న్యాయవాదులకు రూ.27.20 లక్షలను ఆయా జిల్లాల కలెక్టర్లు అందజేశారు. కష్ణాజిల్లా ముఖ్య కేంద్రమైన మచిలీపట్నం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లావ్యాప్తంగా వైఎస్ఆర్ లా నేస్తం కింద అర్హులైన 396 మంది జూనియర్ న్యాయవాదులకు కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, మచిలీపట్నం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ చీలి ముసలయ్య, బార్ అసోసియేషన్ సభ్యులు ఎం.డి కరీం తదితరులు రూ.19.30 లక్షలను వారి ఖాతాలో జమ చేశారు. విజయవాడ కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్ఎ మల్లాది విష్ణువర్ధన్, వెలంపల్లి శ్రీనివాసరావు, విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ చైర్మన్ టి.శ్రీకాంత్, గ్రంథాలయ చైర్మన్ జమలపూర్ణమ్మ తదితరులు ఎన్‌టిఆర్ జిల్లాకు చెందిన 158 మంది న్యాయవాదులకు రూ.7.90 లక్షల చెక్కును అందజేశారు. వీరిలో ఎస్‌సిలు 40 మంది, ఎస్‌టిలు 13 మంది, బిసిలు 53 మంది, ఒసిలు 52 మంది ఉన్నారు. ఈసందర్భంగా కలెక్టర్లు డిల్లీరావు, రంజిత్ బాషా మాట్లాడుతూ వైఎస్ఆర్ లా పథకం ద్వారా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువ న్యాయవాదులకు మూడేళ్లపాటు నెలకు రూ.5 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. ఇకపై నెలకు రూ.5 వేల చొప్పున ప్రతి ఆరు నెలలకొకసారి ఆర్థిక సహాయాన్ని న్యాయవాదుల ఖాతాల్లో జమ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందన్నారు. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో న్యాయవాదుల సంక్షేమ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈపథకానికి దరఖాస్తు చేసుకోదలచిన వారు ష్ట్రజూం://ఎంతీశ్రీఖుషఅవర్ష్ఘుఎ.వ-జూతీఖుస్ట్రఫ్ఇ.ఇఅ వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకుని బ్యాంక్ అకౌంట్, ఆధార్ నెంబర్‌ను పొందుపరిచి లా డిగ్రీ సర్టిఫికెట్లను అప్‌లోడ్ చేయాలన్నారు.



విజయవాడలో జమ చేస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం : జెసి

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం ఎంతో అవసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ నుపూర్ అజయ్ అన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేసి అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలపండంలో భాగస్వామ్యులు కావాలని బ్యాంకు అధికారులను కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వీడియోకాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో బుధవారం జెసి నుపూర్ అజయ్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ (డిసిసి) డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (డిఎల్‌ఆర్‌సి) బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్ధేశించిన రుణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జెసి సమీక్షించారు. ఆయా రంగాలకు సంబంధించి అధికారులు మాట్లాడారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకుగాను రూ.16,628 కోట్ల రుణ లక్ష్యంకాగా రూ.14,154 కోట్ల రుణాలు మంజూరు చేసి 85.12 శాతం ప్రగతి సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యేతర రంగాలకు అదనంగా రూ.10,144 కోట్ల లక్ష్యానికిగాను రూ.27,021 కోట్ల రుణాలు అందజేసి 266.37 శాతం పురోగతి సాధించామన్నారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పంట రుణాల కింద ఖరీఫ్ సీజన్‌లో రూ.5,515 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.4,310 కోట్లను అందజేసినట్లు తెలిపారు. రబీ సీజన్‌లో రూ.4,234 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.2,668 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ పంట రుణాలు కింద ఏడాది మొత్తం రూ.9749 కోట్ల రుణాలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.6978 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్‌ఎంఇ సెక్టార్‌కు సంబంధించి రూ.4,770 కోట్ల లక్ష్యం కాగా, రూ.6,533 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. దీనిలో సూక్ష్మ పరిశ్రమలకు రూ.2,832 కోట్లు, చిన్న పరిశ్రమలకు రూ.2,294 కోట్లు, మధ్య తరహా పరిశ్రమలకు రూ.1,407 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇతర ప్రాధాన్యతా రంగాలకు సంబంధించి రూ.2,108 కోట్ల రుణ లక్ష్యం కాగా, రూ.643 కోట్ల రుణాలు అందజేసి 30.05 శాతం ప్రగతి సాధించినట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.కోటేశ్వరరావు వివరించారు. జెసి నుపూర్ అజయ్ మాట్లాడుతూ జగనన్న తోడు, పియం స్వానిధి, టిట్కో గృహ నిర్మాణాల లబ్ధిదారులకు రుణాలను మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఎపి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ మట్లాడుతూ జగనన్న తోడు పథకానికి రుణాలు మంజూరు చేయడంలో కొన్ని బ్యాంకులు లబ్ధిదారులను ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ యువి రజనీకాంతారావు, ఆర్‌బిఐ ఏజియం యంజడ్ రెహమాన్, నాబార్డ్ డిజియం మిళ్లింద్ చౌల్కాకర్, ఎల్‌డియం పి కోటేశ్వరరావు, బ్యాంక్ కంట్రోలింగ్ అధికారులు, డిఆర్‌డిఏ పీడీ కె.శ్రీనివాసరావు, నగరపాలక సంస్థ యుసిడి ప్రాజెక్టు ఆఫీసర్ శకుంతల, టిట్కో ప్రాజెక్టు ఆఫీసర్ చిన్నోడు పాల్గొన్నారు.

'ఫైబర్ నెట్'కు కూచిపూడి ఓరియంటల్ హైస్కూల్ ఎంపిక

ప్రజాశక్తి - మొవ్వ

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగే ఫైబర్ నెట్ ఏర్పాటుకు మొవ్వ మండలంలోని కూచిపూడి శ్రీ సిద్దేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ హైస్కూల్ ఎంపికైంది. ఈ విషయాన్ని బిఎస్ఎన్ఎల్ జెఇ దినేష్ (కూచిపూడి) ధృవీకరించారు. ఫైబర్ నెట్



ఏర్పాటుకు ఎంపికైన ఈ పాఠశాలను ఆపరేటర్ ఈశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ నెట్ కనెక్షన్ రెండు, మూడు రోజుల్లో ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా పాఠశాలలకు కేబుల్ నెట్ కనెక్షన్స్ ఇవ్వడానికి చేసిన పరిశీలనలో ఈ పాఠశాల ఎంపికఅవటం పట్ల ప్రధానోపాధ్యాయురాలు అన్నే లక్ష్మి కుమారి హర్షం వ్యక్తం చేశారు. ఈ నెట్ సౌకర్యం ఏర్పాటైతే విద్యార్థులకు బోధనను కంప్యూటర్ ద్వారా అందజేసేందుకు ప్రాధాన్యత లభిస్తుందని బిఎస్ఎన్ఎల్ అధికారులు వెల్లడించారు.

దేశంలో బిజెపి ఓటమే లక్ష్యం

భారత రాష్ట్ర సమితి ఎపి అధ్యక్షుడు తోట చంద్రశేఖర్

ప్రజాశక్తి-గన్నవరం

రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపి ఓటమే లక్ష్యంగా తమ పార్టీ కృషిచేస్తోందని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ చెప్పారు. గన్నవరం విమానాశ్రయానికి బుధవారం వచ్చిన ఆయనకు బిఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం



పలికారు. ఘజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఎపిలో బిఆర్ఎస్ మరింతగా బలపడేందుకు తన వంతుగా కృషిచేస్తానన్నారు. తెలంగాణా రాష్ట్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తాగు, సాగునీరు లేని గ్రామాలు ఉన్నాయన్నారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుల, మత, ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తోందన్నారు. దీనిని ఎదుర్కొనటంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ విఫలమవుతోందన్నారు. బిజెపిని ఎదుర్కొనే సత్తా తమ పార్టీకి ఉందన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో జట్టుకు హిందూ ఎంపిక

ప్రజాశక్తి - మొవ్వ

విశాఖపట్నంలో అండర్ 14 విభాగంలో జరుగుతున్నరాష్ట్రస్థాయి ఖోఖో జట్టులో మొవ్వ మండలం చినముత్తేవి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని డి.హిందూ ప్రాతినిధ్యం వహిస్తోంది. స్థానిక జెడ్పీ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న హిందూ మండల, నియోజకవర్గ ,జిల్లా స్థాయిలో జరిగిన ఖోఖో పోటీల్లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి అండర్-14 విభాగంలో రాష్ట్రజట్టులో స్థానం సంపాదించిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.సాయికుమార్ తెలిపారు.



మాట్లాడుతున్న సర్పంచ్‌లు

ఉత్సవ విగ్రహాలమా?

పలువురు సర్పంచ్‌ల ఆవేదన : ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేసి వారి హక్కులను హరిస్తున్న చరిత్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఉమ్మడి జిల్లాలలోని పలువురు సర్పంచ్‌లు అవేదన వ్యక్తం చేశారు. బుధవారం చిన్నాపురం సర్పంచ్ కె.గోపాలరావు ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని ఓ హోటల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం విడుదల చేసే 14, 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే పంచాయతీ అకౌంట్లో జమ చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డిమాండ్‌చేశారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థతో పంచాయతీలను ఏమి చేయదలచుకున్నారో చెప్పాలన్నారు. పంచాయతీలో ఏ పనైనా సర్పంచ్ తీర్మానంతోనే జరిగేవన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలు గా మార్చేశారని విమర్శించారు. సర్పంచ్‌ల సంఘ అధికార ప్రతినిధి గల్లా తిమోతి మాట్లాడుతూ సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తుండటం దారుణమన్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ నిధులు రూ.8,660 కోట్లు సర్పంచ్‌లతో సంబంధం లేకుండా దారి మళ్లించుకున్నరన్నారు. సర్పంచ్ ల సంఘ అర్గ నైజింగ్ కార్యదర్శి ఎం.రవి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించకుండా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా మళ్లించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్థిక సంఘాల నిధులు దారి మళ్ళించకుండా అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణాజిల్లాల గ్రామ సర్పంచ్‌లు జి.వసంత్ కుమార్, ఎ.మారుతీరావు, ఎం.ఉదయ భాస్కర్, పి.సుజాత, కె.సీతారామయ్య, డి.రాజేష్, షేక్ చాన్ భాషా, అజ్జ సంజయ్ రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలతో సామాన్యులపై పెనుభారం : టిడిపి

అవనిగడ్డ : రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో అన్ని వస్తువుల ధరలు అధికంగా పెరగటంతో సామాన్యులకు పెనుభారంగా మారిందని టిడిపి నాయకులు విమర్శించారు. అవనిగడ్డ మండల పరిధిలోని రామకోటిపురం, కొత్తపేట గ్రామాల్లో టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో నిత్యావసర సరుకులు ధరలు పెరగటంతో సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కాన రావటం లేదన్నారు.



ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొప్పన నందం, బొప్పన కాశీ విశ్వేశ్వరరావు, యలవర్తి చిన్నా, బర్మా శ్రీనివాసరావు, పులిగడ్డ నాంచారయ్య, యలవర్తి రవీంద్ర, పరిమిశెట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న వైసిపి నాయకులు

యువతి వైద్యానికి వంశీ సాయం

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన పులపాక ఆశ (19) వైద్యం నిమిత్తం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రూ.25 వేలు ఆర్థిక సహాయం చేశారు. బుధవారం వైసీపీ పార్టీ కార్యాలయంలో సూరంపల్లి సర్పంచ్ పులపాక బాబూరావు చేతుల మీదుగా యువతి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య మాట్లాడుతూ ఆశ తల్లిదండ్రులు కరోనాతో మృతి చెందారని, ఆ యువతి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతోందని తెలిపారు. ఆమె ఎస్ఎల్ఎ పేషంట్ (ఎండ తగలకూడదు) కావడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ విజయవాడ హెల్ప్ హాస్పిటల్ లోని ప్రముఖ వైద్యులు భాను ప్రభాకర్‌తో మాట్లాడి ప్రత్యేకంగా వైద్య చికిత్సలు చేయించి ఆమె ప్రాణాలు కాపాడారని చెప్పారు. తల్లిదండ్రులు లేని ఆమెకు ఎమ్మెల్యే సహాయం చేసి ప్రాణాలు కాపాడారన్నారు. ఆశ చదువుకోడానికి కూడా తాను సహాయం చేస్తానని ఎమ్మెల్యే వంశీ చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సీతయ్య, నీలం బాలు, పామర్తి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బికెల్లో ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కోడూరు

రైతు పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా తక్షణమే కొనుగోలు చేయాలని కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహశీల్దార్ ఎస్‌కె లతీఫ్ పాషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

పార్టీ అధ్యక్షులు మర్రే గంగయ్య మాట్లాడుతూ కోడూరు మండల వ్యాప్తంగా 11 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కొన్ని కేంద్రాల్లో ఆర్.బి.కె అధికారులు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు నిరాకరిస్తున్నారన్నారు. వాతావరణ, వర్షాభావ పరిస్థితులతో మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో ఖరీఫ్ సీజన్లో పంట ఆలస్యంగా సాగు చేశారన్నారు. ప్రస్తుతం రామకృష్ణాపురం, ఊటగుండం, ఈరాలి,బసవని పాలెం తదితర గ్రామాల్లో ఆర్.బి.కె కేంద్రాల అధికారులు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. జనవరి 8వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు సంబంధించిన నగదును రైతులు ఖాతాలో జమ చేయలేదన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రైతుల ఖాతాలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నేతలు కొండవీటి సునీత, కోట రాంబాబు, జరుగు ఆదినారాయణ, బాసు శివ ప్రసాద్, చందు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మార్చిలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ

ప్రజాశక్తి-గన్నవరం

యూనియన్ బ్యాంక్, గ్రామీణ స్వయం ఉపాధి ఉచిత శిక్షణా కేంద్రం, స్వర్ణ భారత్ ట్రస్ట్ (ఆత్కూరు) ఆధ్వర్యంలో ముక్కపాడు గ్రామంలో మహిళల కోసం టైలరింగ్ శిక్షణా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శేషగిరిరావు తెలిపారు. మార్చిలో శిక్షణ ప్రారంభమవుతుందనీ, 18 నుంచి 45 సంవత్సరాల లోపు వారు అర్హులని పేర్కొన్నారు. ఎనిమిదో తరగతి చదివి ఉండాలనీ, ఈ కోర్సులకు ఉచితంగా మెటీరియల్ అందిస్తామని వివరించారు. 30 రోజులపాటు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఈ శిక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు మూడు పూటలా బయో మెట్రిక్ హాజరు నమోదు చేయాల్సివుందని ఇవరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి విభాగం మేనేజర్ వివేకానందశర్మ, స్వర్ణ భారత్ ట్రస్ట్ (ఆత్కూరు) నుంచి ఎం.కిరణ్మయి, ఎం.అమీర్ బాష (ఇఒపిఆర్‌డి), సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ వైసిపి నేత బి.సీతారామరాజు, మన్నె సునీత పాల్గొనారు.

పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం

బాపులపాడు గ్రామంలోని వ్యవసాయ మార్కెటింగ్ ఆవరణ (నూజివీడు రోడ్డు)లో మండలంలోని వేలేరు, బాపులపాడు గ్రామాలకు చెందిన 644 మంది నిరుపేదలకు భౌతిక నివాస ధృవీకరణ పత్రాలనుబుధవారం ఎమ్మెల్యే వంశీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అండగా ఉంటానని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



ఇళ్ల పట్టాలను అందజేస్తున్న నాయకులు

క్రీడాకారులకు మల్లికార్జునరావు స్ఫూర్తి : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర, జాతీయ స్థాయిలో నడక పరుగు పోటీల్లో 78 ఏళ్ల వయసులోనూ పతకాల పంట పండిస్తున్న కనగాల మల్లికార్జునరావు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. కలకత్తాలో నిర్వహించిన జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన నగరంలోని టీచర్స్ కాలనికి చెందిన కనగాల మల్లికార్జునరావును బుధవారం కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలకత్తాలోని వివేకనంద యువ భారతి కిరంగన్ అండ్ సాయి స్పోర్ట్ కాంప్లెక్స్‌లో ఈ నెల 14వ నుంచి 18వ తేదీ వరకు నిర్వహించిన జాతీయ స్థాయి నడక పరుగు పోటీలలో మల్లికార్జునరావు 21 కిలోమీటర్ల పరుగును రెండు గంటల్లో పూర్తి చేసి ఛాంపియన్ షిప్‌ను సాధించడంతో పాటు మూడు గోల్డ్ మెడల్స్‌ను సాధించి రాష్ట్రానికి, జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చారన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన వివిధ పోటీలలో 21 కిలో మీటర్ల పరుగులో 16 పతకాలు, 5 కిలో మీటర్ల పరుగులో 16 పతకాలను సాధించిన మల్లికార్జునరావు నేటి యువతకు ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ చిన్నతనం నుండి తనకు వ్యవసాయం పట్ల ఆసక్తి ఉండేదని ఉదయాన్నే వ్యాయామాన్ని ముగించుకొని వ్యవసాయ పనుల్లో పాల్గొనేవాడినని తెలిపారు. కో-ఆపరేటివ్ సొసైటీలో ఉద్యోగం చేసి ఉద్యోగ విరమణ చేశానన్నారు. ఇప్పటివరకు ప్రతి నిత్యం వేకువజామునే నడక పరుగు వంటి వ్యాయామ కార్యక్రమాలలో పాల్గొంటున్నానని తెలిపారు.



విక్రమ్‌కు ప్రొఫెషనల్ బాక్సింగ్ టైటిల్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

నగరానికి చెందిన బాక్సింగ్ క్రీడాకారుడు విక్రమ్‌కు ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ బాక్సింగ్ టైటిల్ సాధించాడని బాక్సింగ్ కోచ్ ఐసాక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుండి డిల్లీలో యూనివర్శల్ బాక్సింగ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ బాక్సింగ్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో నగరానికి చెందిన విక్రమ్ ఫెదర్ వెయిట్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవశం చేసుకున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా విక్రమ్‌ను క్రీడాప్రాధికార సంస్థ సీఈవో యు.శ్రీనివాసరావు, కోచ్ అజీజ్ అభినందించారు.



కేక్ కట్ చేస్తున్న కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా

వందో రోజుకు అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్

టిడిపి నాయకులు కేశినేని ఫౌండేషన్ అధినేత కేశినేని శివనాథ్ (చిన్ని) ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ అన్న క్యాంటీన్లు పశ్చిమ నియోజకవర్గంలో బుధవారంతో వంద రోజులు పూర్తిచేసుకుంది. ఈ సందర్భంగా 51వ డివిజన్ నెహ్రూ బొమ్మ సెంటర్లో కేశినేని శివనాథ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, అధికార ప్రతినిధి నాగులమీరా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కేశినేని ఫౌండేషన్ ద్వారా మొబైల్ అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదవాడి కడుపు నింపడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రయత్నంలో ఈ మొబైల్ అన్న క్యాంటీన్ వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంతో ఆనందంగా ఉందన్నారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి-భవానీపురం

విజయవాడ భవానీపురం బ్యాంకు సెంటర్, గాంధీ బొమ్మ, ఆక్స్‌ఫర్డ్ స్కూలు సమీపంలో ఓ గుర్తు తెలియని



మగ మృతదేహం పడివున్న సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భవానీపురం బ్యాంక్ సెంటర్ సమీపంలో రోడ్డుపై ఊరు, పేరు, నివాస స్థలం తెలియని సుమారు 45 సంవత్సరాల వయసు గల మగ పురుషుని శవము పడి ఉంది. షర్టు బ్లూ కలర్ దానిపై నాభి నేవీ కలర్ అడ్డదారులు కలిగిన టీ షర్టు ఆఫ్ హాండ్స్ మరియు నల్ల ప్యాంటు ధరించి వున్నాడు. ఎత్తు సుమారు 5.2, రంగు నలుపు, తెల్ల గడ్డము కలిగి వున్నాడు. సమాచారం అందుకున్న భవానీపురం పోలీసులు గుర్తు తెలియని వ్యక్తి విషయమై చుట్టుపక్కల విచారించిన అతని ఆచూకీ లభవించలేదు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అతని ఆచూకీ తెలిసినవారు వివరాల కోసం భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని సిఐ ఎం.డి. ఉమర్ తెలిపారు.

అంబేద్కర్ పార్కు అభివృద్ధికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: అంబేద్కర్ పార్కును సందర్శకులకు అనువైన రీతిలో అభివృద్ధి పనులు చేపట్టడానికి అధికారులు చర్యలుతీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బుధవారం సంబంధిత అధికారులతో కలిసి కమిషనర్ అంబేద్కర్ పార్కును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్క్ ఆవరణలో పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలన్నారు. నిరూపయోగంగా ఉన్న రోప్‌వేకు మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. సందర్శకులకు వినియోగపడటానికి సైకిల్ ట్రాక్, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుదారులకు అవగాహన కల్పించాలి

వివిధ రకాల పన్నుల చెల్లింపుదారుల్లో అవగాహన కల్పించి, సకాలంలో పన్నులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. బీసెంట్ రోడ్‌లోని 98వ వార్డ్ సచివాలయాన్ని సందర్శించి అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పని తీరుతో పాటు అందుబాటులో ఉన్న రికార్డ్‌లను కమిషనర్ పరిశీలించారు. 23వ డివిజన్ పరిధిలోని 93, 97, 98 , 25వ డివిజన్ పరిధిలోని 94, 95, 96 అడ్మిన్‌లతో పన్నులు వసూలు



విధానంపై కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను, డ్రైనేజి పన్ను, ఖాళీ స్థలాల పన్ను తదితర పన్నుల చెల్లింపు విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించి సత్వరమే పన్నులు చెల్లించే విధంగా సంబంధిత రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా వంద శాతం డిఅండ్ ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ అనసూయదేవి, జోనల్ కమిషనర్ సజన పాల్గొన్నారు.

మెడ్‌ప్లస్ ఫార్మసీ విస్తరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

మెడ్‌ప్లస్ డిజిటల్ ఫార్మశీ వ్యాపార సేవలను విస్తృతం చేయనుందని మెడ్‌ప్లస్ నిర్వాహకులు విఎస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మశీ, వ్యాపారాలు, వర్చువల్ ఫేషెంట్ కేర్ సొల్యూషన్ల కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మెడ్‌ప్లస్ రిటైల్ ఫార్మశీ సాఫ్టువేర్, ఆఫ్‌సేల్ సిస్టమ్ స్మార్ట్ జడ్‌ఈఆర్పీని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. స్మార్ట్ జడ్ ఈఆర్పీ ఫార్మశీల కోసం ఎండ్ టు ఎండ్ సొల్యూషన్లను అందిస్తుందన్నారు. క్లౌడ్ అధారిత డిజిటల్ సొల్యూషన్ అయిన మెడీమెడ్ స్మార్టెడ్ ఫార్మశీ వ్యాపార నిర్వహణను సులభతరం చేస్తుందని అంతేకాకుండా సురక్షితమైన కార్యకలాపాలను నిర్వహించుకునే వీలు కల్పిస్తుందన్నారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సింగ్‌నగర్

విజయవాడ వాంబే కాలనీలో నివాసం ఉంటున్న యువతి ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ కాలేజీలో డిగ్రీ చదువుతోంది. కళాశాలలో ఫీజు కట్టి వస్తానని చెప్పి ఈ నెల 21వ తేదీన మధ్యాహ్నాం 12 గంటలకు వెళ్లిన తమ కూతురు నేటికీ ఇంటికి తిరిగి రాకపోవడంపై యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. నున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

4 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-వన్‌టౌన్

కొత్తపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎ.సుబ్రమణ్యంకి అందిన సమాచారం మేరకు వై.వి.రావు ఎస్టేట్ నుండి నున్న వైపు వెళ్లే రోడ్ పరిసర ప్రాంతాలలో తనిఖీ నిర్వహించగా మారుతి గ్యాస్ కంపెనీ సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుండి నాలుగు కిలోల గంజాయి స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. విజయవాడ కుమ్మరిపాలెం సెంటర్‌కు చెందిన రెమల్లి కీర్తన్ ఓ జువైనల్‌తో కలిసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని జల్సాలకు అలవాటు పడి వైజాగ్‌లోని పాడేరు సమీపంలో గంజాయి తీసుకువచ్చి అమ్మడానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు.



కేన్సర్ స్క్రీనింగ్‌పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్-కార్కినోస్ హెల్త్‌కేర్ సంస్థలు భాగస్వామ్యంతో కేన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహిస్తున్నాయని రామ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్క్రీనింగ్ కార్యక్రమాలను వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తున్నారని ఇప్పటికే హైదరాబాద్‌లో నిర్వహించిన క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపకు మంచి స్పందన లభించిందనానన్రు. అలాగే మోహాలి క్యాంపస్‌లో కూడా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా ఇనిస్టిట్యూట్ విద్యార్థులతో కలసి నిరుపేద వర్గాలకు చెందిన వారికి ఆయా ప్రాంతాలలో స్కీనింగ్ క్యాంపు నిర్వహించడంతో పాటు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. క్యాన్సర్‌పై అవగాహణ కల్పించడంతో పాటు వివిధ రకాలైన క్యాన్సర్ వైద్య పరీక్షలను కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నరసింహారావుపాలెంలో భూ సర్వే

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో జగనన్న శాశ్వత భూ హక్కు - భూరక్ష సమగ్ర సర్వే తహశీల్దార్ ఆశానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నరసింహారావుపాలెం పరిధిలో సుమారు 1388.5 ఎకరాలను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కర్‌రావు, ఉపసర్పంచ్ గుంటక మాధవరెడ్డి, ఎంపీటీసీ శీలం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక మూడో డివిజన్‌లో అభివృద్ధి పనులకు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధే లక్ష్యంగా నగరంలో ఆయా డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. రూ.89.33 లక్షల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో పాటు రూ.76.20 లక్షల జిజిఎంపి గ్రాంట్ మొత్తం కలిపి రూ.165.53 లక్షల అంచనాలతో డివిజన్ పరిధిలోని తొమ్మిది ప్రాంతాలలో వివిధ అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్, డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, స్థానిక కార్పొరేటర్ భిమిశెట్టి ప్రవల్లిక, చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.